## నిరుపేదలకు ఆపన్నహస్తం సింఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, డిసెంబరు 22,ప్రభాతవార్త:** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన ఠాకూర్ నరేందర్ సింగ్ ప్రమాదంలో ఎడమ కాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో కృత్రిమ కాలు కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కృత్రిమ కాలు కోసం మంజూరైన ఒక లక్ష 25 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఆదివారం ఎంఎల్ఏ జిఎంఆర్ నరేందర్ సింగ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.




## సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు ఎంతో ఉపయోగం : ఎమ్మెల్యే

**నర్సాపూర్ డిసెంబర్ 22. ప్రభాతవార్త**

సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో బాధితుడికి చికిత్స నిమిత్తం ఒకలక్ష రూపాయల ఎల్ఓసీ ని ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈమేరకు నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్ల మహేష్ అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపతిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకుగాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒక లక్ష రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునితారెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధి దరునికి అందజేశారు, ఈ మేరకు ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం అవసమున్న పేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి తో పాటు బీఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్ ,గుంజరి ప్రవీణ్, ప్రతాప్ గౌడ్ , రవిసాగర్ , తదితరులు పాల్గొన్నారు




2కె రన్ ముగింపులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

## డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా యువత ముందుకు సాగాలి

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

**మిరుదొడ్డి, డిసెంబరు 22, ప్రభాతవార్త :**

డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా యువత ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మిరుదొడ్డిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సిద్దిపేట రన్నర్ అసోసియేషన్, యాంటి డ్రగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 2కే రన్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి నా వంతుగా తొలి ప్రయత్నం దుబ్బాక నియోజకవర్గం నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. విదేశాల నుంచి డ్రగ్స్ మన దేశానికి చేరి యువతకు పెను భూతంగా మారిందన్నారు. రాష్ట్రం, దేశం నుంచి నడ్రగ్స్‌ను తరిమేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేస్తున్న సిద్దిపేట రన్నర్ అసోసియేషన్, యాంటీ డ్రగ్స్ యూత్‌ను అభినందించారు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, సూకురి లింగం, భాస్కరాచారి, వల్లాల సత్యనారాయణ, గొట్టం రాదాకృష్ణ, గొట్టం బైరయ్య, చార్వక కుమార్, సాన యాదగిరి, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు కాస రాజు, వివిధ పార్టీల నాయకులు దేవరాజు,మద్దెల రాజేశం, తోట అంజిరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎబివిపి రాష్ట్ర మహాసభలు

### హాజరు కానున్న ప్రముఖులు.. భారీగా ఏర్పాట్లు

### మొదటి రోజు సభలను ప్రారంభించనున్న గవర్నర్



ఎబివిపి మహాసభలకు సిద్ధమైన వేదిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఉద్యమాల గడ్డ సిద్దిపేటలో మూడు రోజులు పాటు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 43వ రాష్ట్ర మహాసభలు జరగున్నాయి. హైదారాబాద్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు సమీపంలోని మైదానంలో ఈనెల 23 మహాసభలు ప్రారంభమై 25న ముగియనున్నాయి. మూడు రోజుల నిర్వహించే మహాసభలకు ప్రముఖులు హాజరవుతుండంతో భారీగా ఏర్పాట్లు చేశారు. ఈనెల 23న ప్రారంభం అయ్యే మహాసభల కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఎబివిపి అఖిల భారత సంఘట కార్యదర్శి అశీష్ చౌహాన్ పాల్గొననున్నారు. 24న తెలంగాణ,ఎపి,కర్ణాటకఆర్ఎస్ఎస్ క్షేత్ర సహ ప్రచారక్ శ్రీరామ్ భరత్ జీ పాల్గొననున్నారు. సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు శోభాయాత్ర ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నారు. 25న ఎబివిపి తెలంగాణ, ఎపి, కర్ణాటక క్షేత్ర సంఘటన కార్యదర్శి శివకు మార్ పాల్గొననున్నారు. సిద్దిపేటలో నిర్వహించే 43వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి శ్రేణులు భారీగా తరలిరానున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే ఎబివిపి రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరువుతున్న నేపథ్యంలో తహశీల్దార్ సలీం, మున్సిపల్ కమిషన్ అశ్రిత్‌కుమార్. పోలీసు శాఖ అధికారులు సభ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ ప్రసంగించే స్థలాన్ని సభలను ప్రారంభించే స్థలాన్ని వారు పరిశీలించారు. చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయకసాగర్ అతిథిగృహాన్ని పరిశీలించి తగు ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆర్ఐ బాలయ్య, నరసింహులు, పోలీసు అధికారులు ఉన్నారు.

## ఎబివిపి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం

### ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి : ఝాన్సీ




విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 23,24,25వ తేదీలలో సిద్దిపేట కేంద్రంగా రాష్ట్ర మహాసభలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2009లో రాష్ట్ర మహాసభలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర మహాసభలను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించి ప్రసంగిస్తారని తెలిపారు. రెండో రోజు భారీ ర్యాలీ, మూడు రోజు నూతన కార్యవర్గ నియామకం జరుగుతుందన్నారు. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి శ్రేణులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎబివిపి ప్రతినిధులు వివేక్, పవన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కేతకి ఆలయ చైర్మన్ పీఠం ఎవరికో...

## విడుదలైన పాలక మండలి నోటిఫికేషన్ నాయకుల వద్ద ఆశావాహుల పైరవీలు

**ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే పూజలు అందుకుంటున్న అష్టతీర్థముల సంగమంగా ప్రసిద్ధి చెంది కోరిక కోర్కెలు తీర్చే శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ పీఠం గిరి ఎవరికి దక్కుతుందో అని భక్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఆలయ చైర్మన్ పదకి కాంగ్రెస్ మద్దతుదారుకు దక్కుతందుని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆలయ కమిటి ఏర్పాటుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నోటిఫి కేషన్ విడుదల చేసి ఉండటంతో కమిటి డైరెక్టర్లు, చైర్మన్ పదవుల కొరకు ఆశావాహులు కాంగ్రెస్ అతిరథులు (మంత్రి దామోదర్ రాజ నర్సింహా, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్)ల ఆశీస్సుల కొరకు అందుకు సహకరించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్ దీవెనల కొరకు ఆశావాహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు.

**ఆలయానికి ఏటా 4 కోట్ల ఆదాయం**


మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవితో కొలువున్న సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఉమ్మడి రాష్ట్రంతో పాటు పక్కనే ఉన్న కర్ణాటక, మహా రాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శించు కుంటూ ఉంటారు. ప్రతి మాసం ఆమావాస్యను, మహాశివరాత్రి, దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పర్వదినా ల్లో, కార్తీక, శ్రావణ మాసాలను పురష్కరించుకుని, కొత్త గా వివాహం చేసుకున్న దంపతులు, చిన్నారుల పుట్టువెంట్రుకల శుభ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉం టాయి. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుంటూ ఉంటా రు. ఆలయానికి నిత్యం పరిసర ప్రాంతాల భక్తులు చేరుకుని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకుంటూ ఉంటారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో ఏటా సుమారుగా 4కోట్ల రూపాయల మేర సమర్పించుకుంటూ ఉంటారు.

**అక్టోబరు 2023లో ముగిసిన పాలక వర్గం...**

ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాల కల్పన కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించే ఆలయ పాలక కమిటి పదవీ కాలం గత సంవత్సరంలో అక్టోబరు మాసంలో ముగిసింది. ఆలయానికి రెగ్యూలర్ ఈఓ లేక ఇంచార్జి ఏఓతో ఏడాది కాలం ముగియడంతో, ఆలయానికి పాలక వర్గం లేకపోవడంతో ఆలయానికి చేరుకుంటున్న భక్తులు కొంత మేర ఇబ్బందులు, సమస్య లకు గురవుతున్నారని చెప్పవచ్చు. శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటి తొలి చైర్మన్‌గా మాజీ ఎంపి, మాజీ మంత్రి స్వర్గీయ యం బాగారెడ్డి, రెండవ దఫా చైర్మన్‌గా ఝరాసంగంకు చెందిన సంగప్పపాటిల్, మల్లికార్జున్‌పాటిల్, బస్వరాజ్ పాటిల్, బోనేగావ్ గ్రామానికి చెందిన హనుమన్న పాటిల్, కుప్పానగర్‌కు చెందిన మాణయ్య శెట్కార్, కక్కరవాడకు చెందిన నర్సింహాగౌడ్, ఏడాకులపల్లికి చెందిన నీల వెంకటేశం గుప్తాలు బాధ్యతలు నిర్వహించి ఉన్నారు.

**చైర్మన్ కోసం ఆశావాహుల ఆరాటం...**

శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ కమిటి ఏర్పాటుకు దేవాదాయ ధర్మదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆలయ కమిటి చైర్మన్ పదవి కొరకు కాంగ్రెస్ నాయకులు పార్టీ అతిరథులైన ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ల ఆశీస్సుల కొరకు, అందుకు సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్ చేయుత కొరకు ఆశావాహులు ఆరాటపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆలయ కమిటి మాజీ చైర్మన్ దేవరంపల్లికి చెందిన మల్లన్నపాటిల్ (మల్లికార్జున్‌పాటిల్) తనయుడు అశ్విన్ పాటిల్, ఈదులపల్లికి చెందిన శేఖర్‌పాటిల్, మండల కేంద్రమైన ఝరాసంగంకు చెందిన మల్లయ్యస్వామి, కమాల్‌పల్లికి చెందిన మాజీ సర్పంచ్ సంగ్రామ్‌పాటిల్, కృష్ణపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ బసవరాజ్ పాటిల్, ఎల్గోయి గ్రామానికి చెందిన వీరశెట్టిలు కాంగ్రెస్ పార్టీ కష్టాలో ఉన్న తరుణంలో పార్టీ అభ్యున్నతికి తమ వంతు కృషి చేశారని, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైని కుల్లా పనిచేశారన్న ప్రచారం ఉంది. చైర్మన్ పదవి తమకే అన్న



నమ్మకంతో నాయకులు ఎవరికి వారు చెప్పుకుం టున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా చైర్మన్ పదవి కోసం ప్రయత్నిస్తున్న ఆశావాహుల్లో ఎవరిపై కేతకి సంగమేశ్వ రుడి ఆశీస్సులు ఉంటాయో వేచి చూడక తప్పదు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు



చౌటకూరు చర్చిలో రంగు రంగు కాగితాలతో అంకరించిన దృశ్యం



చర్చి ముందు అందంగా ఏర్పాటు చేసి పాక దృశ్యం

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** క్రిస్మస్ (ఏసయ్య పుట్టిన రోజు పండగ) పర్వదినానికి ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిలు అందంగా ముస్తాబవుతున్నాయి. క్రైస్తవులు క్రిస్మస్ పండగను పసందుగా భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకుంటూ ఉంటారు. క్రిస్మస్ ఉత్సవాలు జరుపుకునేందుకు గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన క్రైస్తవులు స్వగ్రామాలకు చేరుకుంటుండటంతో గ్రామాల్లో సందడి ప్రారంభం అయింది. గ్రామాల్లోని పవిత్ర చర్చిలను, పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు, రంగు రంగు కాగితాలతో ముస్తాబు చేస్తున్నారు క్రైస్తవ యువకులు. గ్రామాల్లోని క్రైస్తవులు స్టార్ చుక్కలు గల బొమ్మలను (విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసిన) తమ ఇండ్లపై ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఏసయ్య సిలువలు, శాంతాకర్ చిన్న చిన్న పూరి గుడిసెలతో పాకలు, మేకల కొట్టాలను అందగా తయారు చేసుకునే పనిలో మండల క్రైస్తవులు నిమగ్నమయ్యారు.



విద్యుత్ దీపాలతో ముస్తాబైన చర్చి దృశ్యం

మండలంలోని సుల్తాన్‌పూర్ చర్చి వద్ద ఏసు ప్రభువును సిలువకు వేసిన బొమ్మను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అంకరించారు. చర్చి లోపల రంగు రంగు కాగితాలతో అందంగా ముస్తాబు చేశారు. చౌటకూరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు పురుషులకు, మహిళలకు వేరు వేరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సారి క్రిస్మస్ పర్వదినాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కేక్‌ను కోయడానికి వేదికను, మరో వైపు సంగీత విభవారి కోసం ప్రత్యేక వేదికను రూపొందిస్తున్నారు. పుల్‌కల్ మండలంలోని నింపుర్ గ్రామంలో ప్రార్థనలకు ముందు నిర్వహించే ర్యాలీ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని సంఘం నాయకులు పేర్కొన్నారు. శివంపేట, గుండ్లూర్, పుల్‌కల్, సింగూరు, ఇటిక్యాల, ముదిమాణిక్యం, రైపాడ్ తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు చర్చిలను ముస్తాబు చేసుకుంటుండటంతో పాటు కొత్త బట్టలు, చిన్నారులకు బొమ్మలు కొనే పనిలో క్రైస్తవులు బిజి బిజీగా గడుపుతున్నారు.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సుభాష్ చంద్రబోస్

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన సన్మానం

**రామాయంపేట,డిసెంబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం నాడు మెదక్ జిల్లాలో పర్యటించారు. గవర్నర్ రాజ్‌భవన్ నుండి నేరుగా రోడ్డు మార్గం ద్వారా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. ఆయనకు ఉన్నాతాధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ పి. లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, వేణుతోపాటు పలువురు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. గవర్నర్‌కు రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో స్వాగతం పలికారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




పూర్వ విద్యార్థుల ఆత్మీ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలోని బీహెచ్ఈఎల్ సెకండరీ హైస్కూల్‌లో 1979లో 10వ తరగతిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తను 6వ తరగతి నుంచి ఇంటర్మిడియట్ వరకు బీహెచ్ఈఎల్ సెకండరీ హైస్కూల్‌లోనే విద్యను అందుకున్నానన్నారు. 1979 బ్యాచ్‌లో తను ఒకరినని గుర్తు చేసుకుంటూ నాటి రోజులు నెమరువేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు న్విహిస్తున్నందున పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామి చేశారు. 1979 బ్యాచ్ విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటోలకు మంత్రి ఫోజిచ్చారు.

# విఆర్‌వో వ్యవస్థ లేక గ్రామాల్లో తప్పిదాలు

### తెలంగాణ రెవెన్యూ సర్వేసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్‌రెడ్డి, తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ




**అమీన్‌పూర్, డిసెంబరు 22 ప్రభాతవార్త:**

వీఆర్వో వ్యవస్థ లేక గ్రామాల్లో చాలా తప్పిదాలు జరుగుతున్నాయని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు బి.రామ్‌రెడ్డి, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధలు అన్నారు. రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ ఉందని వారు తెలిపారు. శనివారం సాయంత్రం పటన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 వేల మంది వీఆర్వో, వీఆర్ఏలను గత ప్రభుత్వం తొలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మందిని ఇతర శాఖలకు బదిలీ చేసి రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారి మనుగడ లేకుండా చేసిందని దుయ్యబట్టారు. వీఆర్ఏ, వీఆర్వోలు లేకుండా రెవెన్యూ శాఖను ఊహించలేమని అన్నారు. మళ్లీ రెవెన్యూ శాఖలోకి 11 వేల మంది వీఆర్వోలు రానున్నారని, ఇక ప్రతి గ్రామంలోనూ కనిపిస్తారని చెప్పారు. ఈ పరిణామంతో పాటు భూ భారతిని తీసుకురావడం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరెడ్డితోనే వీఆర్వో వ్యవస్థ పునరాగమనం సాధ్యపడుతుందన్నారు. అన్యాయంగా వీఆర్ఏలను గెంటి వేశారని తెలిపారు. ఇతర శాఖలలో పని చేసుకుంటూ అక్కడ అవమానాలు పడుతున్నారని అన్నారు. ఈ రోజు ఈ సమావేశం చూస్తుంటే మళ్లీ రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు. మా బాధంతా మీ కోసమే, ఎన్ని జిల్లాలు తిరిగినా కూడా మేమంతా మీ కోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ మాట్లాడినా, ఏ వేదికపై ఉన్నా, ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టినా వీఆర్వో, వీఆర్ఏల గురించి మాత్రం గట్టిగా మాట్లాడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా మన రెవిన్యూ వ్యవస్థ ప్రభావాన్ని తెలుసుకోవాలని తెలిపారు. భూమి శిస్తూ ఉన్నప్పటి నుంచి మనము భూములను లెక్కేసినం, సర్వే చేసినం, ఏ రైతుకు ఎంత భూమి ఉంది అని లెక్కలు రాసినం అని ప్రస్తావించారు. మేమందరం మీకు అండగా ఉంటామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం పలువురు తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావిం చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీని ప్రకటించారు. అనం తరం కొత్తగా ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పుల్ సింగ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. బిక్షం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాత చౌహాన్, తహశీల్దార్లు, గతంలో పని చేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన మున్సిఫల్ చైర్మన్

**నర్సాపూర్ డిసెంబరు 22. ప్రభాతవార్త** నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని 5వ వార్డ్ లో మంచీనీటి సమస్యను మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ గురుస్వామి దగ్గరుండి బోర్ మోటార్‌ను బాగు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరించారు. ఈమేరకు పట్టణంలోని 5 వ వార్డులో గల ఓ భూలక్షమమ్మ అమ్మవారు గుడి దగ్గర మంచినీటి బోర్ మోటార్ పాడైపోయి వార్డు ప్రజలకు మంచినీటికి అనేక ఇబ్బందుల కలిగాయి. ఈ సమస్యను మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన ఇక్కడ మంచినీటి సమస్య ఉన్నందున కొత్త మోటారు బిగించి ఈ వార్డులోనున్న మంచినీటి సమస్యలను పరిష్కరించారు. ఈసందర్భంగా అతిత్వరగా తమ వార్డులో మంచినీటి సమస్య ను పరిష్కరించి నందులకుగాను మున్సిఫల్ చైర్మన్ గురుస్వామి అశోక్‌గౌడ్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ తో పాటు వార్డ్ కౌన్సిలర్ సంఘసాని సురేష్, వార్డ్ ఆఫీసర్ పరశురాం రెడ్డి, వాటర్ సప్లై ఇన్స్పెక్టర్ వినీత్ రాజ్, సబ్ ఇంజనీరింగ్ భూపాల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ శ్రీకాంత్, వాటర్ మాన్‌లు పాల్గొన్నారు...

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్



వివరాలు తెలుపుతున్న మర్కుక్ ఎస్ఐ దామోదర్

**మర్కుక్, డిసెంబరు 22 (ప్రభాతవార్త):**

గంజాయి విక్రయించడంతో పాటు సేవిస్తున్న ఇద్దరు నిందితులను ఆదివారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మర్కుక్ పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామానికి చెందిన గిర్మిల్ల సాయిమధు, సారా మహేష్ అనే ఇద్దరు యువకులు గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మర్కుక్ పోలీసులు అక్కడికి చేరుకొని వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 76 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిని విచారించగా గంజాయి సేవించడంతో పాటు పలువురు వ్యక్తులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సేవించినా తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత



**కడ్తాల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ధ్యానంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని, మానసిక ఒత్తిడి దూరమవు తుందని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, పరిమళ పత్రీజీ అన్నా రు. ఆదివారం పత్రీజీ ధ్యాన యాగం వేడుకల్లో భాగంగా 2వ రో జు ఉదయం 5 గంటల నుంచి 8 : 30, నిమిషాల వరకు సంగీత ధ్యానం, పత్రీజీ విడియో సందేశం, సంగీత వేణునాథ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. పత్రీజీ ధ్యాన యాగం వేడుకలకు హాజరైన ప్రముఖులకు ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సన్మానించి మెమోంటోలను బహుకరించారు. సినీ ఫైటర్స్ రామలక్ష్మణులు మాట్లాడుతూ భారతదేశం దేవాలయా లతో నిర్మించబడిన దేశమని, భారతదేశాన్ని యోగుల దేశం అని కూడా ఉంటారని ఆయన కొనియాడారు. గ్రీన్ రెవల్యూ షన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేసే వారికి ఎటువంటి కష్టాలు, రోగాలు ధరి చేరవన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్ హనుమంతరాజ్ రాంబాబు, దామో దర్, సాంబశివరావు, నిర్మలా దేవి, లక్ష్మి, మాధవి, పిరమిడ్ మాస్టర్స్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా కెఎస్ఆర్ ట్రస్టు




**దోమ, డిసెంబరు 22 ప్రభాతవార్త** కార్యకర్తలకు కెఎస్ఆర్ ట్రస్టు ఎల్లప్పుడు అండగా ఉంటుందని కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. దోమ మండల పరిదిలోని దోర్నాల్‌పల్లి గ్రామానికి చెందిన ట్రస్టు సభ్యుడు నితిన్‌సాగర్ అమ్మ యాదమ్మ అనారోగ్యంతో బాదపడటముతో ఆదివారం నాడు వారి ఇంటికి వెళ్ళి పరమార్శిం చారు. యాదమ్మ ఆరోగ్యపరిస్తితిపై వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఆరోగ్యం విషయములో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు పడవద్దని మనోధైర్యం అందించారు. ఆసుపత్రిల ఖర్చు నిమిత్తం 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపదవచ్చిన కష్టం వచ్చిన తోడుగా ఉండెందుకు సిద్దంగాఉన్నాని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమములో మేకల నర్సిములు, మణికంఠ, వంశి, ప్రశాంత్, మనిపాల్గోన్నా రు.

## కాకా సేవలు చిరస్మరనీయం



**నవాబుపేట డిసెంబరు 22, ప్రభాతవార్త :** దళిత భాందవుదు పోరాటల యోధుదు రాజనీతి కృషివలుదు స్వర్గీయ వెంకటస్వామి సేవలు చిరస్మరనీయమని వక్తలు కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన పదవ వర్ధంతి కార్యక్రమాన్ని మండల అభివృద్ధి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ వెంకటస్వామి పోరాట పటిమగల నాయకుదని అన్నారు. ఈ నేపథ్యంలోనే దళితుల హక్కులకోసం నినధించిన కృషివలుదని వారన్నారు. ఆయన వర్థంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం శుభపరినామమని వారు చెప్పారు. ప్రజలు ఆయనను కాకా అంటూ సంభోధించడం ఆయనకే దక్కిందని అన్నారు. తెలం గాణ ఉద్యమంలో తనదైనా శైలిలో పోరాటం చేసిన ఘనత ఆయన స్వంతమని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం వెంకటస్వామి వర్థంతిని అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయాన్ని కొందరు అధికారులు ప్రభుత్వ ఆదేశాలను భేఖాతరు చేసి వర్థంతి కార్యక్రమా న్ని మొక్కుబడిగా నిర్వహించారని పలువురు దళిత నాయకులు ఆరోపించారు. మండల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఒక్కరే పాల్గోని మిగతవారు పట్టించుకోక పోవడంపై వారు మండిపడ్డారు. దళిత నాయకుదలనే వారు ఉద్యేశ పూర్వకంగా గైర్హాజరైయ్యారని వారు అన్నారు. జూనీయర్ అసిస్టేంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, నవాబుపేట మాజీ ఎంపీటీసీ న్యాలం ప్రకాశం, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పేదింట్లో పెళ్లికి కాంగ్రెస్ కార్యకర్తల ఆర్థిక చేయూత



**కేశంపేట డిసెంబరు 22 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన చాకలి బాలయ్య కుమారుదు చాకలి శ్రీశైలం వివాహం ఆదివారం జరిగేందుకు నిశ్చయమైనది వారిది నిరుపేద కుటుంబం కావడంతో పెళ్లి ఖర్చుల నిమిత్తం కాకు నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సహృదయంతో పెళ్లి కొడు కు తండ్రి బాలయ్యకు ఆదివారం ఉదయం 15000 వేల రూపా యలను ఆర్థిక ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రహించి తమ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ నాయకులకు బాలయ్య కుటుంబ సభ్యులు, కాకునూర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిడి మల్లారెడ్డి, మాజీ ఉప సర్పం చులు జెట్టూరి నాగిరెడ్డి, తైద పర్వతాలు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కోడూరు శ్రీశైలం, నాయకులు కోడూరు నరసింహ, కోడూరు రాములు, ఎదిరె మల్లేష్, మోటే శ్రీనివాసులు, భీమయ్య, కెంచమల్ల య్య , శ్రీశైలం, కోడూరువెంకటయ్య, చాకలి నరసింహ, శివశంకర్, షాబుద్దీన్, దన్నే వెంకటేష్, చాకలి ఆంజనేయులు, డోల్ రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి మృతిపట్ల ప్రగాఢ సంతాపం

**శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా సిపిఐ నాయకులు రొయ్యల కృష్ణమూర్తి (55) అకాల మరణం పట్ల మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురై నగరంలోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఉన్న కృష్ణమూర్తి (55) శనివారం రాత్రి మృతిచెందినట్లు ఆయన వివరించారు. సిపిఐ పార్టీ కోసం, బిసిల హక్కుల సాధన కోసం పనిచేసి అందరిలో గుర్తింపును పొందారని ఆయన మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని డిజి సాయిలుగౌడ్ తెలియజేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలేదు

**మొట్టమొదటి సారిగా రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే చర్చి అభివృద్ధికి 29 కోట్లు తీసుకువచ్చా**

**-రాష్ట్ర గవర్నర్ మొట్టమొదటి సారి చర్చిని సందర్శించడం వరం**

**-మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గం గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో నయా పైసా అభివృద్ధి చెందిందేమి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే గెలుపొందిన సంవత్సరం లోపే మెదక్ నియోజకవర్గానికి దాదాపు 200 కోట్ల రూపాయలతో అనేక విధాలుగా అభివృద్ధికి శ్రీకారం చుట్టానని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మెదక్ చర్చికి తొలి సారి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చర్చి యొక్క విశిష్టతను రాష్ట్ర గవర్నర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాకు పూర్వ వైభవం తీసుకురావడానికి నూతన ఒరవడితో ఓనమాలను తీర్చిదిద్దుతానని, మెదక్‌ను అన్ని రకాలుగా విద్యా, వైద్య రంగాల్లో ముందంజలో ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఒక్కసారి కూడా ఏ ఎమ్మెల్యే తీసుకురాని విధంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏడాది లోపే చర్చి అభివృద్ధికి 29 కోట్ల 18 లక్షల రూపాయలను ప్రభుత్వం నుండి విడుదల చేయించి కుల మతాలకు అతీతంగా ఉందనడం ఇది ఒక నిదర్శనం అని ఆయన అన్నారు. రాష్ట్ర

**గవర్నర్ రావడం గొప్ప వరం...**

చరిత్రలో మెదక్ జిల్లాకు ఉన్న కీర్తి ప్రతిష్ఠలను గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం భంగం కలిగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి మెదక్ జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తానని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాల్లో భాగంగా మెదక్ చర్చిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ రావడం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం గొప్ప వరం అని ఆయన అన్నారు.

**తొలిసారి 25న ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాక...**

గత ప్రభుత్వాలలో మెదక్‌లోని ఏడుపాయల వనదుర్గ మాతను తెలంగాణ రాష్ట్రమే కాకుండా పక్కన్న ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అనేక మంది లక్షలాదిగా భక్తులు వస్తూ ఏడుపాయల దుర్గమ్మకు మొక్కులను మ్రొక్కుతూ.. చెల్లించుకుంటూ వెళ్తారని, అదే విధంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికి రాష్ట్ర గవర్నర్‌లు, ముఖ్యమంత్రులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేసిన వెంటనే మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి హోదాలో తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రావడం శుభసూచకం అని ఆయన గుర్తుచేశారు. వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాలను ఘనంగా చేసుకుందాం...

డిసెంబర్ 25వ తేదీ నాటికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికి వందేళ్ళు పూర్తికావడం ఎంతో సంతోషకరంగా ఉందని, ఒక ఆనందకరమైన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలతో పాటు వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాలను అందరం కలిసికట్టుగా ఘనంగా నిర్వహించుకుందామని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



**మొయినాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ ను ఈగ సాయి కన్యస్వామి నిర్వహిం చారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో అన్‌మాన్ దేవాలయంలో ఏర్పాటుచేశారు, అయ్యప్ప మాలదరించి 47 రోజులు పూర్తిచేసుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు, దానిని పురస్కరించుకొని ఆదివారం హనుమాన్ దేవాలయంలో మాల దరించిన స్వాములకు ఇరుమూడి కట్టి, పూజా కార్యాక్రమాలను నిర్వహించారు, మహపడిపూజకు అయ్యప్ప స్వాముల బంధు మిత్రులు, గ్రామస్తులు పెద్దఎత్తున హజరయ్యారు, చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వామి భక్తులు మహపడిపూజ కార్యాక్రమానికి పోట్టెతారు, భక్తిశ్రద్దలతో అయ్యప్ప స్వామిని, దర్శించుకున్న భక్తులు, శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాముల ఆశీర్వదాం తీసుకొన్నారు, వారందరు క్షేమంగా తిరిగిరావాలని కోరారు, ఈ కార్యాక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, టిపిపిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ సినియ ర్ నాయకులు శాబాద్ దర్శన్ హజరయ్యారు, మర్పల్లి క్రిష్ణరెడ్డి, ముడిమ్యాల ప్రతా ప్‌రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, ఈగ రవిందర్ రెడ్డి, అవుసుల భాస్కరచారి, కమ్మరి యాదగిరిచారి, కొత్తపల్లి విక్రమ్‌రెడ్డి, ఉప్పరి మధు, యాలాల గౌతమ్‌రెడ్డి, సత్యనారాయణ, నిర్దుల విఘ్నేష్ రెడ్డి, గురుస్వాములు, శేఖర్ చారి, రవిందర్ రెడ్డి, హహేందర్ రెడ్డి, బేగరి రాజు తధితరులు పాల్గోన్నారు,

## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులుగా రేనట్ల శివగౌడ్



**మొయినాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామానికి చెందిన యువకులను బిజెపి బూత్‌కమీటిల అధ్యక్షులుగా నియామకం, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యావర్గ సభ్యుదు చన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా బిజెపి 164 బూత్ కమిటి అద్యక్షుడిగా రేనట్ల శివగౌడ్‌ను 165 బూత్ కమిటి అద్యక్షుడిని పట్టేల్ శ్రీనివాస్‌రెడ్డిలను నియమించి ఆయన చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యావర్గ సభ్యుదు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్దాయిలో పార్టీని బలోపేతం చేయడానికి బూత్ కమిటీలు ఎంతో ప్రధానమైందన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను, ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనను గ్రామాల్లో గడపగడపకు , ప్రజల్లోకి తీసుకేల్లడానికి బూత్‌కమిటిలు బాగా పనిచేయాలని, ఓటర్లకు, కేంద్రం ఇస్తున్న పథకాలకు లబ్ధిదారులకు అందేలా చూడాల్సి న బాధ్యత బూత్ అధ్యక్షులదే అన్నారు, బూత్ ఇన్‌చార్జ్‌లు సుధింద్ర మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సాధించిన ఫలితాలను, విజయాలను ఓటర్లకు వివరించాలని వారికి గుర్తుచేశారు, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పాలనపై అవగాహన లేకుంటే వారికి అవగాహన కల్పించాలని కోరారు, నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్దాయిలో పార్టీని బలోపేతం చేస్తామని బిజెపి పార్టీ పెద్దలు మా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తామన్నారు, ఈ కారానఆయక్రమంలో గ్రామ మాజీ ఉపసనర్పంచ్‌లు శరీష, శజవశంకర్ , మాడి హదవరెడ్డి, మాజి వార్డు సభ్యులు వద్దే యాదయ్య, మొయిన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామస్దాయి బిజెపి కార్యకర్తలు నూతన కార్యవర్గ సభ్యులు తధితరులు పాల్గోన్నారు,

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకోసం దరఖాస్తు స్వీకరణ

**శంకర్‌పల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజ్ శంకరపల్లిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆన్లైన్ ప్రవేశాలకోసం జనవరి 6 నుంచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతిలో చేరే వారు కొత్తగా ప్రవేశాలు కల్పించడంతోపాటు ఏడు నుంచి పది తరగతుల్లోని ఖాళీ సీట్లను భర్తీ జరుగు తుందని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం htpp://telanganaams.cgg. gov ఇన్ వెబ్ సైట్‌లోకి వెళ్లి ప్రాసెస్ చేసుకోవాలని కోరారు.

## నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**తలకొండపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ నాగార్జున నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు తలకొం డపల్లి మండలంలోని మొత్తం 78 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదా రులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు.

## అధిక లోడు కంకర టిప్పర్లతో ప్రమాదకరంగా రోడ్లు

**మేడ్చల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రాయిలా పూర్ గ్రామ శివారులో ఉన్న కంకర మిషన్ల కారణంగా రోడ్లు పాడవుతున్నా, ప్రమాదకరంగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులో ఉన్న కంకర మిషన్ల నుండి అధిక లోడుతో నడుస్తున్న టిప్పర్ల నుండి రోడ్డుపై కంకర పడి ద్విచక్ర వాహనాలకు ప్రమాదకరంగా మారు తున్నాయని ఆరోపించారు. రోడ్డుపై పడిన కంకర వల్ల రెండు రోజులుగా ప్రమాదాలు జరిగి పలువురు గాయాలై ఆస్పత్రి పాలయ్యారని అన్నారు. అధిక లోడుతో కంకర టిప్పర్లు నడుస్తున్నా సంబంధిత అధికారులు గాని, పోలీసులు గాని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సదరు కంపనీలు వాహనాల రాయల్టీ కూడ చెల్లించడం లేదని, తద్వారా ప్రభుత్వానికి అందే ఆదాయం కూడ రావడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని తగు చర్యలు తీసుకోవాలని, గ్రామ మాజీ సర్పంచ్, బిజెపిగ్రామ అధ్యక్షుడు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహ తదితరులు కోరారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం



**యాచారం డిసెంబర్ 22 ప్రభాతవార్త** ఇబ్రహీంపట్నం మార్కె ట్ కమిటీ లో నూతన డైరెక్టర్లుగా యాచారం మండలం నుండి నియామితులైన మస్కు నరసింహ, గులాం అక్బర్, యాచారం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జయప్రకాష్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు ఎప్పుడో ఒకసారి తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నరసింహ, అక్బర్ జయప్రకాష్‌లు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా మేమున్నా మంటూ పార్టీ కోసం నిరంతరం శ్రమించారని వారిని గుర్తించి ఈ పదవులలో నియమించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాలలో సర్పంచులను ఎంపీటీసీలను గెలిపిం చుకోవాలని, సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి యాచారం మండలం కంచుకోట అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, మస్కు అనిల్, సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్, కబడ్డీ పోటీల్లో సత్తా చాటి విద్యార్థులు




**షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో షాబాద్ మండల గురుకుల పాఠశాలల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ పోటీల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినీలు వాలీబాల్‌లో ప్రథమ, కబడ్డీలో తృతీయ విజేతలుగా, షాబాద్‌లోని మొగిలిగిద్ద గురుకుల పాఠశాల విద్యార్థినీలు వాలీబాల్‌లో ద్వితీయ విజేతలుగా నిలిచారు. ఈసందర్భంగా మొగిలిగిద్ద గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజిని, షాబాద్ గురుకుల కళాశాల ఇంచార్జీ రాజశేఖర్‌రెడ్డిలు విజేతలైన విద్యార్థులతో పాటు పీఈటీలు రేణుక, బాలయ్యలను అభినందించారు.

## సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** సీపీఐ శతజయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలలో పేద ప్రజల కోసం అట్టడుగు వర్గాల కోసం నిరంతరం అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలు అండగా ఉంటూ పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ పార్టీ అని అన్నారు. ఈనెల 26 నుంచి పార్టీ శతజయంతి ఉత్సవాలను రంగారెడ్డి జిల్లాలో గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఆవిష్కరించుకుని పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరపాలని నాయకులకు సూచించారు. ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీకి 400సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నట్లు ఇవాళ్ల అమిత్‌షా మాటలతో తేలిపోయిందన్నారు. ఆయన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, సీపీఐ షాబాద్ మండల కార్యదర్శి నక్కలు జంగయ్య, మండల నాయకులు రాములు, శ్రీశైలం, శేఖర్, బాల్‌రాజ్, శ్రీనివాస్, రఘురాం, నారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మోత్కుపల్లి మల్లన్న స్వామి జాతర



**కోట్‌పల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి టెంపుల్ జాతర ఉత్సవాలు గత రెండు రోజుల నుంచి శ్రీ మేడలమ్మ, కేతమ్మ, సమేతంగా మల్లన్న స్వామి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నాడు మల్లన్న స్వామి కళ్యాణం, మరియు బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున్న జాతర ఉత్సవాల్లో యువకులు, చిన్నారులు గ్రామస్థులు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు. ఈ జాతర ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి, నర్సింహారెడ్డి, మాజీ సర్పంచు పాండురంగారెడ్డి, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు సురేష్, కారోబార్ అశోక్, మాధవరెడ్డి, యువకులు గ్రామస్థులు పాల్గోన్నారు,

## మంచినీటి సమస్యను పరిష్కరించిన మున్సిఫల్ స్వాములకు అన్న ప్రసాద వితరణ



**నందిగామ డిసెంబర్ 22 ప్రభాతవార్త** అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం తన పూర్వజన్మసుకృతమని కాంగ్రెస్ నేత బండోనిగూడ బుచ్చయ్య స్పష్టం చేశారు. ఆదివారం నందిగామలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు పసుల బుచ్చయ్య పసుల లలిత దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఇద్దరు దంపతులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురుస్వామి హరి జీవన్ ఇరువురి దంపతులను శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో గడ్డల యాదగిరి, కావలి ప్రభాకర్, చించేటి కృష్ణ, నిరంజన్, భక్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ఎమ్మెల్యే పేరిట ప్రార్థనలు



**నందిగామ డిసెంబర్ 22 ప్రభాతవార్త** తన ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరినందుకు నందిగామ మండలం వీర్లపల్లి ఎర్రగుంటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మహబూబ్ తన వీరాభిమాని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట నెల్లూరు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలవాలని అప్పట్లో నెల్లూరు దర్గాకు మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. దర్గా బాబా ఆశీస్సులతో శంకర్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా మహబూబ్ నెల్లూరుకు వెళ్లి దర్గాలో దస్తర్లు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేసి ముక్కు తీర్చుకున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీస్తున్న ఎంపీడీఓ



**కొందుర్గు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రజాపాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే కార్యక్రమం ను ఆదివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లక్ష్మి అనురాధ పరిశీంచారు. మండల పరిధిలోని చిన్న ఎలికిచెర్ల గ్రామానికి వెళ్లి ఆమె ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్నా విధా నాన్ని పరిశీంచి అధికారులను పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. లబ్ధిదారులు అధికారులకు సరైన సమాచారం ఇవ్వా లని ఆమె లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమము లో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాలుగోన్నారు.

## నవ భారత యువజన సంఘం అధ్యక్షుడిగా కుమార్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ ప్రతాప సింగారంలో నవభారత యువజన సంఘం అధ్యక్షుడిగా కోరుబోతు కుమార్‌ను ఎంపిక చేసినట్లు సంఘం సభ్యులు ఆదివారం నాడొక ప్రకటనలో తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడిగా దాసం శ్రీశైలం, కాసీం, ప్రధాన కార్యదర్శిగా ఎం. సాయిబాబా, కార్యదర్శులుగా కె. సాయికిరణ్, ఎం. గోపి, కోశాధికారిగా సిహెచ్. ప్రశాంత్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. శంకర్, ఎం. దర్శన్, పాముకుంట్ల ప్రభాకర్, జోగు సుధాకర్, ఎం. మధు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని వార్డ్.అండ్.డీడ్ ఉన్నత పాఠశాల 2006 వ సంవత్సరం పదోవతరగతి బ్యాచ్ పూర్వవిద్యార్దుల ఆత్మీయ సమ్మే ళనం ఘణంగా నిర్వహించుకున్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని ఒ రిసార్ట్‌లో పాత స్నేహితులంతా కలిసి 18 సంవత్సరాల తరువాత ఒక్కరినోకరు కలుసుకొన్నారు, బాల్య స్నేహితులను కలిసిన వారి ఆనందం ఎల్లలు దాటింది, బాల్యంలో పాఠశాలలో చేసిన చిలిపి పనులను నెమరువేసుకున్నారు, పాఠశా లలో ఉపాద్యాయులను గుర్తుచేసుకొని, ఒక్కరి నొక్కరు మనసు విప్పి మాట్లాడుకుంటు సుకదుఖాలను, కష్టసుకాలను పంచుకు న్నారు, ప్రతి ఒక్కరు, వివిధ రకాల వ్యాపారాలు, ఉద్యోగ రంగాల లో స్దిరపడి స్నేహితులను కలుసుకొవడానికి సమయం లేకుండా 18 ఏళ్ళు గడిచిపోయాయన్నారు, బాల్యంలో ఉన్న స్నేహ బం ధాలు, మనిషి జీవించిన కాలం ఆ తీపి గుర్తులు ఉండిపోతాయని, వీలైనప్పుడల్లా అందరు మరోక్కసారి కలుసుకొని, ఎప్పటికప్పుడు ఒక్కోరినోకరు పలకరించుకోవాలని మాటతీసుకున్నారు, ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది చేవెళ్ల జయరత్నం, రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యాదర్శి బస్వ సందీప్‌గౌడ్, రాకేష్ గౌడ్, వినోద్ కుమార్, పాల్గోన్నారు


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **Mrs. Pasari Sakunthala,** W/o. Mr. Pasari Nagasetty, R/o. H.No. 2-1-297, Subasganj, Zaheerabad, VTC Zahirabad, PO Zaheerabad, Sanga reddy District, Telangana, is the owner of the House No.2-1-298 (South Eastern Side part), (old) 2-1-298/A/1 (New) admeasuring 695.25 SFT., or 77.25 Sq.Yds., or 64.59 Sq.Mts., with plinth area of 489.25 SFT., open are of 206 SFT., with RCC, situated at Subhash Gunj, Zaheerabad Town, Sanga Reddy District T. Shavingacquired the same from Mr. P. Nagasheety vide a Gift Deed registered as document No. 9456/2022 dt. 14.10.2022. My client submits that while travelling from Zaheerabad to Secunderabad I have lost the cover carrying original link documents i.e., Regd. Partition Deed No.3247/2015 dt. 30.04.2015 pertaining to the share of Mr. P. Nagashetty.

If any person/persons,has found and deals with the above said property in lieu of the lost of original link document or finds/has found the said documents or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

**Mr. Aila Komaraiah**
**Advocate**
# Door No.10-2-257/2, 1st floor, Opp. Secunderabad Nursing Home Hospital, West Marredpally, Secunderabad - 500026
**Mobile - 9849463287**
**Email ID: komaraiah.ak@gmail.com**

**PUBLIC NOTICE**

The General public are hereby informed that **Sri. Patil Ashok Kumar alias Patlolla Kumar** S/o. P. Nagishetty has approached M/s Shriram Finance Ltd, Chikadpally Branch, Hyderabad for depositing his title deed vide **Registered Settlement Deed Vide Doct.No. 218 of 2022, dated 27-01-2022,** by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **Sri. Patil Ashok Kumar alias Patlolla Ashok Kumar** S/o. P. Nagishetty and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the open place bearing Sy.No. 35/AA, Plot No (2) Ex. East. West (44) Feets North South (36) total area 1584 Sq.Fts or 176 Sq.Yds., or 147.15 Sq.Mts., situated at Narayankhed Village & Grampanchayat, Narayana khed Mandal, Sangareddy District, Telangana State, bounded by. NORTH: 18 Feets Wide Road, SOUTH: Plot No (3), EAST: 18 Feets Wide Road, WEST: H.No.2-3-170.

**For Nomos Vistas, The Lawyers,**
**Govardhan Venu,**
**Advocate & CEO**
# Shiva Shakti, H.No. 8-2-684/3, Plot No.80, Road No.12, Near GHMC Ward Office, Ministers Colony, Banjara Green Colony, Hyderabad, Telangana 500034,
**Mob:- +91-9849091266**

## ఏడుపాయల్లో భక్తుల సందడి



ఏడుపాయల ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం భక్తుల సందడి

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భకక్తులతో సందడిగా మారింది. ఆయానికి సూదర ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి దర్శించుకునేందుకు రావడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో, మదుగుల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకువ జామున అమ్మవారి మూల విరాట్ విగ్రహనికిఅభిషేకంనిర్వహించిపట్టువస్త్రాలు, రంగురంగుపూలతో అందంగా అలంకరించి వేదమంత్రాలు వల్లిస్తూ ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, వర్ణాచారి, బత్తిని రాజు, నరేష్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు

### కేంద్ర హోం మంత్రి దిష్టి బొమ్మను దహనం

**కంగ్టి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని బోర్గిగ్రామంలో ఆదివారం గ్రామస్తులు హోం మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ గురించి మాట్లాడటం సిగ్గు చేటని ఈరోజు మీరుఅనుభవించినపదవులు, అంబ్కేదర్ పెట్టిన భిక్షేనని అందరికి సమానమైన హక్కులు ప్రసాదించిన వ్యక్తి అంబేద్కర్ అని వారికి హేళన చేయడం తగదన్నారు. కాగా బోర్గి గ్రామ అంబేద్కర్ కూడలివద్ద గ్రామానికి సంబంధించినమురికినీళ్లు అంబేద్కర్ చుట్టు పక్కన నిలబడి ఉంటుందని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మురికి కాల్వల గురించి విన్నవించినా పట్టించుకోవడం లేదని మురికినీటినికూడా నివారించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బోరి సంజీవ్, అబ్రాహం, మారుతి, మనోహర్, గౌతమ్, దిగంబర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

### మల్లన్న జాతరలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

**కల్హేర్ , డిసెంబరు 22 ప్రభాతవార్త:** కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివారం గ్రామంలో మల్లన్న స్వామి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మేకల గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బాపు మల్‌శెట్టి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్‌యాదవ్, నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓం ప్రకాష్,మాజీఎంపిపి గుర్రపు సుశీలమ్మ, అంజన్న, గ్రామ పెద్దలు, శోభమ్మ, జనార్ధన్, రవి సుధాకర్, విఠల్ సాయిగోండ, మల్‌గోండ తదితరులు ఉన్నారు.

### ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. గత మూడు రోజులుగా ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. జాతరఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

### నేటి రైతు దినోత్సవానికి తరలిరండి

**మునిపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని రైతు వేదికలో రైతుదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మంజీర రైతుసమాఖ్య అధ్యక్షులు టిపృథ్వీరాజ్ తెలిపారు. రైతు వేదికలో ఉదయం 11.30గంటలకుప్రారంభం అయ్యే రైతు దినోత్సవ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, ఆర్‌డిఓ సిఎచ్ రవీందర్‌రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం వసంతకుఆరి, సడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ రాంచందర్ నాయక్, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్ సడాకుల కుమార్, అధికారులు యండి రిజాజ్, వెంకటలక్ష్మి, ఝాన్సీలక్ష్మిబాయి, కొండాపూర్ ఎంపిడిఓ టి శ్రీనివాస్‌లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పృథ్వీరాజ్ వినతి చేశారు.

### చిన్నారిని అశీర్వదించిన ఎమ్మెల్యే



నామకరణం వేడుకల్లో పాల్గొన్న మెమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ కుమారుడి నామకరణం వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారిని అశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గుండుపాటిల్, పుందులాల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా అర్జున్

**అల్లాదుర్గం,డిసెంబరు 22, ప్రభాతవార్త:** యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా కర్ర అర్జున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు ఉపాధ్యక్షురాలిగా జే స్వప్న, కోశాధికారిగా ప్రదీప్‌రెడ్డి, అడిట్ కమిటి సభ్యులుగా పి రవీందర్, ఎవ్‌డబ్ల్యూఎఫ్ సభ్యులుగా పి చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

### బేల్ అయ్యప్పగుడిలో మహా అన్నసమారాధన

**రామచంద్రాపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** బేల్ అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం 57వ మహా అన్నసమాదారధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల దీక్షాదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 25న అయ్యప్ప స్వామి ఊరేగింపుకు ముందుగా వచ్చే ఆదివారం ఆలయంలో మహా సమారాధన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం ఆలయంలో కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి పరమేశ్వరన్ పిళ్లై స్వామి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్‌కుమార్, గురుస్వాములు, మాలదారులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# బంజారాల సమస్యలను పరిష్కరించాలి

**బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాములునాయక్

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు22,ప్రభాతవార్త** : దేశంలో ఉన్న బంజారాల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సబావత్ రాములు నాయక్ అన్నారు.ఆదివారం రోజున పట్టణంలోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన బోర్ బందార్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అనే సంఘం 1953లో ఆవిర్భవించిదని దీనికి ముంబైలో నామకరణం చేశారని గుర్తు చేశారు.

సంఘం లక్ష్యం దేశంలో ఉన్న గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.దేశంలోని గిరిజన, బంజారాల సమస్యల పరిష్కారం కోసం ఇటీవలనే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఐదు డిమాండ్లతో రెండు రోజులు రాష్ట్రం నుండి 500ల మందితో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు.అయితే ఈ రాష్ట్రంలోని బంజారాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరిలో బంజారా కాన్ఫిరెన్స్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు.తాను సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటి సారి హుస్నాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.అంతకు ముందు వారి ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# జహీరాబాద్‌లో దళిత సంఘాల నిరసన ర్యాలీ

**జహీరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ ఆదివారం దళిత సంఘాలు, సమతా సైనిక్ దళ్, బుద్దిస్ట్ సొసైటీల ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సందర్భంగా అమిత్‌షా అంబేద్కర్ పేరు బదులుగా దేవుడి పేరు స్మరిస్తే స్వర్గానికి వెళ్లారని కించపరచడం యావత్ జాతి ప్రజలను కించపర్చడమే అన్నారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అమిత్‌షా క్షమాపణలు చెప్పకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత సంఘాలు, సమతా సైనిక్ దళ్, బుద్దిస్ట్ సొసైటీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి పట్టణ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు.



జహీరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

## అయ్యప్పస్వాముల శరణు ఘోష



పాపన్నపేటలో అయ్యప్పస్వాముల శరణు ఘోష దృశం

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేట ఆదివారంఅయ్యప్పస్వాములు శరణుఘోషతో దద్దరిల్లింది. పాపన్నపేట అయ్యప్ప సన్నిదానం ఆధ్వర్యంలో ఆరట్టు ఉత్సవాన్ని భక్తి శ్రద్దలతో ఘన ంగా నిర్వహించారు. స్వామి వారి ఆభరాణాలకు ప్రత్యేక పూజలు చేసి స్వావి వారికి అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించి వాహనంలో ప్రతిష్టించుకుని అయ్యప్పస్వాములు నృత్యాలు చేస్తూ, స్వామి వారినిస్మరిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం పాత చెరువు వద్ద చక్రస్నానం నిర్వహించారు. కార్యక్రమంలోఅయ్యవ్వస్వాములు, భక్తులుపాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



రాయపోల్‌లో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు చేస్తున్న దృశ్యం

**రాయపోల్ డిసెంబరు22ప్రభాతవార్త** : యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలనిఇంచార్జ్ రాయపోల్ ఇంచార్జ్ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు.సిద్దిపేట సిపి అనురాధ గారి ఆదేశాల మేరకు అదివారంరాయపోల్ మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాలు,బేకరీలు,టీ స్టాల్,సూపర్ మార్కెట్‌లలో నార్కోటిక్ డాగ్స్ ద్వారాతనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు అమ్మితేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ దేవయ్య,కానిస్టేబుల్ స్వామి పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సాధించిన పతకాలతో విద్యార్థులు

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు:** 22 ప్రభాతవార్త: జాతీయ స్థాయి కరాటే పోటీలను డైనమిక్ షోటోకాన్ అండ్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు మేడ్చల్‌లో నిర్వహించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు నాగేష్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైనమిక్ షోటోకాన్ కరాటే వారు జాతీయ స్థాయి కరాటే పోటీలను మేడ్చల్‌లోని లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించడం జరిగిందని, ఈ కరాటే పోటీలకు వివిధ రాష్ట్రాలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కరాటే పోటీలలో మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థులు బ్లాక్ బెల్ట్ టీమ్ కటాస్ విభాగంలో

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



**నర్సాపూర్‌డిసెంబరు: 22. ప్రభాతవార్త.** నర్సాపూర్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం ఆదివారం శ్రీనివాస్ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పడిపూజా కార్యక్రమానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ గురు స్వామి. హాజరయ్యి పడిపూజా లో పాల్గొన్నారు.ఈ మేరకు అయ్యప్పదీక్షా సావ్ముఉలందరు అయ్యప్ప శరణుఘోషతో భజనలతో భక్తి శ్రద్దలతో ఘనగంఆ నిర్వమించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ గురు స్వామి. తో పాటు రాములు గురు స్వామి, అశోక్ గురుస్వామి నాగరాజ్ గురుస్వామి, వెంకట్ రెడ్డి గురుస్వామి , అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల కు టిపిటిఎఫ్ అండ

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వమే వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంతో 13వ రోజుకు చేరుకుంది. టిపిటిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్, రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకయ్యలతో కలిసి సంఘీభావం ప్రకటంచి ఆయన మాట్లాడారు. గత 13 రోజులు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమగ్ర శిక్ష విభాగంలో 20 వేలకు పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలి చాలనీ జీతాలతో జీవితాలు వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడం లేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దికరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యారంగంలో క్రీయాశీలకంగా పని చేస్తునన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు టిపిటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు

# ఫిబ్రవరి 3న వెయ్యి గొంతులు-లక్ష డప్పులు

## పల్లె సంజీవయ్య పిలుపు

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణఅమలుకోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 3న హైద్రాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు- లక్షడప్పులు మహాప్రదర్శన కార్యక్ర మానికి దళితులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జోగిపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య, రాష్ట్ర కో-ఆర్డినేటం, ఉమ్మడి మెదక్‌జిల్ల ఇంచార్జి డప్పోల రమేష్‌లు సూచించారు.



మాట్లాడుతున్న దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య

ఆదివారం మండల పరిధిలోని తాడ్దానిపల్లి చౌరస్తాలో వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహాప్రదర్శన సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లె సంజీవయ్య, డప్పోల రమేష్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో బావులు, బస్తీలు వేరు వేరుగానే ఉన్నాయని, ఏనాడూ మాల మదిగలు కలిసి లేరని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన మాటను అమలు చేయా లన్నారు.రాజకీయాలు,సంఘాలకు అతీతంగాప్రతి గ్రామంనుంచి సంకనడప్పు వేసుకుని కార్య్ర కమానికి తరలివచ్చి మాదిగల సత్తా చూపాలని సూచించారు.

ఈసందర్భంగాసంగారెడ్డి -నాందేడ్,అ కోలా 161జాతీయ రహ దారిపై డప్పులతో ప్రదర్శన చేపట్టారు.

సమావేశంలోఎమ్మార్పీఎస్ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, ఏర్పుల కృష్ణ మాదిగ, నాగులపల్లి శ్రీహరి,రచయిత సొన్నాయిల బాలరాజు, అమృబందారి కోవూరి నర్సింలు, ఎర్రోళ్ల రమేష్, లింగం,గణపతి,ఏర్పుల రాజేందర్, శ్రీకాంత్, బుర్కల శివకుమార్ పాల్గొన్నారు.

### అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి

**-అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు**



విలేఖరులతో మాట్లాడుతున్న అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు

**అల్లాదుర్గం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షానుబర్తరఫ్ చేయాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు,న్యాయవాది రామారావు డిమాండ్ చేశారు. సాక్షాత్తు పార్ల మెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేయడం హేయమని దుయ్య బట్టారు. అంబేద్కర్‌ను కించపర్చేల మాట్లాడిన అమిత్‌షా వెంటనే భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించాలని సూచించారు. మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించకుంటే హైద్రాబాద్‌ను ముట్టడిస్తామని హెచ్చ రించారు.కార్యక్రమంలో దలిత సంఘాల నాయకులు బాలరాజ్, అశోక్, బిసి నాయకులు కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లిలో ఆర్ఎఎఫ్ ఫ్లాగ్ మార్చ్

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త** :శాంతి భద్రతల పరిక్షణలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని కొమురవెల్లిలో చేర్యాల సిఐ శ్రీను ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ మండల కేంద్రంలోని ప్రధాన వీధులు దేవాలయం ఆవరణలో ఫ్లాగ్ మార్చ్ సాగింది. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, రాఫిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటి కమాండెంట్ టిపి బగేల్, సిఐలు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఈనెల 23న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఈ జె.మధు తెలిపారు. మండల పరిధిలోని కొమురవెల్లి, కిష్టంపేట, గౌరాయిపల్లి, రాంసాగర్, ఐనాపూర్ గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాని కోరారు. మధ్యాహ్నం1 తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్దరణ చేయడం జరుగుతుందన్నారు.

### వధువుకు పుస్తెమెట్టెల పంపిణీ

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురువన్నపేట గ్రామానికి చెందిన నూతన వధువుకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ సందర్భగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం సేవ కార్యక్రమాలు చేపట్టడంజరుగుతుందన్నారు. పేదలను ఆదుకోవడంలోనే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలుచేపడుతా మన్నారు. కార్యక్రమంలో బచ్చల్చు సాయిమల్లు, గురువయ్యగౌడ్, బచ్చల పరశ రాములు, తుక్కోజు నరసింహులు, బుడిగ రమేష్‌గౌడ్, మకిలి కనకయ్య, ఎం.డి.హర్షద్ అలీ, సతీష్, వరిగంటి బాబు, రమణ, పవన్, నవీన్, మహేష్, సాయి, నాగరాజు, ప్రసాద్,కిట్టుపాల్గొన్నారు.

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మిరుదొడ్డి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనంగా ఘనంగా నిర్వహించారు. 28 యేండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు అత్మీయఅనురాగాలు పంచుకున్నారు. విద్య బుద్దులు నేర్పిన గురువులకు శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పృథ్వీరాజ్, కిష్టయ్య, జగదీష్‌లతో పాటు పూర్వ విద్యార్థులు సాన యాదగిరి, చెన్నై భూపాల్‌గౌడ్, గున్నాల యాదగిరి, కాసా రవి. నక్క నరేష్, కుమ్మరి మల్లేశం, తోట వెంకటరెడ్డి, వంజరి నర్సింలు,సాన చంద్రం పాల్గొన్నారు.

### నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తలకొక్కుల లక్ష్మ

**గజ్వేల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త):** తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం వంద మంది నిరుపేదలకు సోలాపూర్ చెద్దర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ 9వ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు చెద్దర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి రాజారాం, ఇప్ప ప్రభాకర్, ఆడెపు బాలచంద్రం, తలకొక్కుల దుర్గాప్రసాద్, తుమ్మ నర్సింలు, శ్రీనివాస్, శ్రీరాములు, చెప్యాల మల్లేశం, శివకుమార్, జగదీశ్వర్, మధుసూదన్, ఆడెపు వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, స్వరూప, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రేవంత్‌రెడ్డిది అసమర్థ పాలన

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త):** అబద్దపు అసత్యపు పునాధులతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలహీనపర్చడమే కాకుండా రాష్ట్ర రైతాంగానికి సకాలంలో పెట్టుబడి సహాయం అందించడంలో విఫలమయ్యారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయాన్ని వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఆదానీ లాంటి దేశ అవినీతిపరులకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అక్రమ కేసులు పెడుతూ పాలన కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీద రాష్ట్రంగా మార్చిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందని ఎద్దేవ చేశారు. రేవంత్‌రెడ్డి విధివిధానాలు రైతుల పాలిట శాపంగా మారినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నియంత పాలన సాగిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు.